www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | శుక్రవారం | 08 నవంబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :06 వేల : 5.00



# నేడు సీఎం మూసీ పరివాహక యాత్ర

## జనంతో ముఖ్యమంత్రి ముఖాముఖీ



- వలిగొండ వద్ద ప్రారంభం కానున్న కార్యక్రమం
- యాదాద్రి ఆలయ అభివృద్ధిపైనా అధికారులతో సమీక్ష

హైదరాబాద్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ ప్రాంత పర్యటనకు సర్వం సిద్ధం అయింది. నేడు మూసీ ప్రాంతంలో సీఎం రేవంత్ పాదయాత్ర నిర్ణయం తీసుకున్న విష యం తెలిసిందే. ఈ మేరకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సీఎం పర్యటన వివరాలు వెల్లడిం చారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా నేడు కుటుంబ సమేతంగా హెలికాప్టర్లో ఉదయం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానా నికి చేరుకుని ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. స్వామి వారి దర్శనం, ప్రత్యేక పూజల అనంతరం వైటీడీఏ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహి స్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం గంటలకు వలిగొండ మండలం సంగెం గ్రామం చేరుకుంటారు. మూసీ పరివాహక ప్రాంత రైతులతో మూసీనది వెంట పాదయాత్ర ద్వారా భీమ లింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శిస్తారని తెలిపారు. అనంతరం మూసీ పరివాహ ప్రాంతం రైతులతో సమావేశం

# కేసులకు భయపడను... ప్రశ్నించడం మానను

## - స్పష్టం చేసిన కేటీఆర్



హైదరాబాద్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణకు లక్షల కోట్లు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా? నేను జైలుకెళ్లేందుకైనా సిద్ధమే.. జైల్లో పెడితే యోగా చేసి పాదయాత్రకు సిద్ధమవుతానన్నారు. ఫార్ములా ఈ-కారు రేస్ వ్యవహారంలో ఒప్పందానికి ముందే డబ్బులు చెల్లించడం, నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై ప్రభుత్వం విచారణను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. బీఆర్ఎస్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తనపై ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటానన్నారు. రాజ్ భవన్ కేంద్రంగా కాంగ్రెస్, బీజేపీ ఒక్కటవుతున్నాయని ఆరోపించారు. ఆ పార్టీలు రెండు ఒక్కటై తమ పార్టీని ఖతం చేయాలని చూస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను విచారించేందుకు అనుమతివ్వడం గవర్నర్ విచక్షణపై ఆధారపడి ఉంటుందన్నారు. తన మీద వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమే అన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరాల సరసన చేర్చాలనే ఉద్దేశంతో ఫార్ములా ఈ-కారు రేసింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఫార్ములా-1 రేసింగ్‌ను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు నిర్వాహకులు మొగ్గు చూపలేదని, అందుకే ఫార్ములా ఈ-రేసింగ్ వైపు మొగ్గు చూపామన్నారు. మన దేశంలో ఫార్ములా-1 రేసింగ్ నిర్వహణకు చంద్రబాబు 2003లో ప్రయత్నించారని, కానీ నిర్వాహకులు ఆసక్తి చూపలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తాను వారితో మరోసారి మాట్లాడానని... అయినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని తెలిపారు. అందుకే ఎలక్ట్రిక్ వాహనాలతో నిర్వహించే ఫార్ములా ఈ-కారు రేసింగ్ నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలో ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు జరిగాయని కేటీఆర్ గుర్తు చేశారు. వాటి కోసం రూ.70 వేల కోట్లకు పైగా ఖర్చు చేశారన్నారు. అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు ఖర్చు సహజమే అన్నారు. కామన్వెల్త్ క్రీడల కోసం అయితే అసలు ఖర్చు కంటే కాంగ్రెస్ 100 రెట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. ఆ లెక్కన చూస్తే ప్రస్తుత నిర్వహణ ఖర్చు పది... పదిహేను రెట్లు పెరుగుతుందన్నారు. తాము ఓ మంచి విద్దేశంతో నిర్వహిస్తే కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తోందని ధ్వజమెత్తారు. అసలు ఈ రేసును రద్దు చేసినందుకు రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖలపై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు తాము బ్రాండ్ ఇమేజ్ తీసుకువస్తే రేవంత్ రెడ్డి బ్యాడ్ ఇమేజ్ తెస్తున్నారన్నారు.



# నేడు సీఎం మూసీ పరీవాహక యాత్ర

అవుతారని, మూసీ మురికి కూపంలో కొట్టుమిట్టాడుతున్న రైతుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకుంటారని వివరించారు. రైతులతో సమా వేశం అనంతరం తిరిగి హైదరాబాద్ బయలుదేరు తారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం విషయంలో ముందుకే వెళతామంటూ ఇటీవల స్పష్టం చేసిన సీఎం రేవంత్రెడ్డి.. ఆ దిశగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగారు మూసీ నది కాలుష్యం కారణంగా భువనగిరి జిల్లాలోని పరీవాహక గ్రామాల ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకురానున్నారు. ఈ మేరకు బాధిత ప్రజలతో స్వయంగా పర్యటించనున్నారు. దీంతోపాటు మిషన్ భగీరథ పథకంలో భాగంగా మల్లన్నసాగర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాకు 200 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పైపులైన్ నిర్మాణానికి పైలాన్ను ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు. యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో మూసీ కాలుష్య బాధితులతో సీఎం రేవంత్రెడ్డి నిర్వహించనున్న మాటా–ముచ్చట కార్యక్రమం ప్రత్యేకంగా నిలవనుంది. ఈ జిల్లాలో ముఖ్యంగా నాగారం నుంచి ఇంద్రపాలనగరం వరకు మూసీ నది పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు, రైతులు మూసీ కాలుష్యంతో దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యం, పంటల పరంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. వీరితోపాటు సంగెం నుంచి బొల్లంపల్లి వరకు కూడా మూసీ నది పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతాల్లో సీఎం రేవంత్రెడ్డి పర్యటించి.. దశాబ్దాలుగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న బాధలను అడిగి తెలుసుకోనున్నారు. అదే సమయంలో మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు.. వారి కష్టాలను ఎలా తీరుస్తుందన్నదీ వివరించ నున్నారు. తద్వా రా మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టుకు ప్రజల మద్దతును కూడగట్టనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# నేను వ్యాపారానికి వ్యతిరేకం కాదు.. గుత్తాధిపత్యానికి వ్యతిరేకం



న్యూ ఢిల్లీ,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : తాను వ్యాపారానికి వ్యతిరేకం కాదు... కానీ గుత్తాధిపత్యానికి మాత్రం వ్యతిరేకమని లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. న్యాయమైన, పారదర్శకత కలిగిన వ్యాపారానికి తాను మద్దతిస్తానన్నారు. వ్యాపార గుత్తాధిపత్యంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు. నేను కచ్చితంగా ఓ విషయం చెప్పాలనుకుంటున్నానని... తన బీజేపీ ప్రత్యర్థులు వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాని తాను గుత్తాధిపత్యానికే వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఉద్యోగ కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీ తత్వానికి తాను మద్దతిస్తానన్నారు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణకు తాను వ్యతిరేకమని తేల్చి చెప్పారు. వేళ్లపై లెక్కించదగిన సంఖ్యలో కొందరు వ్యక్తులే వ్యాపారంలో ఆధిపత్యం చెలాయించడానికి తాను వ్యతిరేకం అన్నారు. తాను మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌గా కెరీర్‌ను ప్రారంభించానని... వ్యాపార విజయానికి అవసరమైన అంశాలను అర్థం చేసుకోగలుగుతానన్నారు.

# ఉద్యోగాల భర్తీ నిబంధనలు మధ్యలో మార్చకూడదు



న్యూ ఢిల్లీ,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ మొదలైన తరువాత మధ్యలో నిబంధనలు మార్చలేరని గురువారం సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రత్యేకంగా అనుమతి ఉంటే తప్ప మధ్యలో నిబంధనలు మార్చేందుకు అవకాశం లేదని తెలిపింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ హృషీకేశ్ రాయ్, జస్టిస్ పి.ఎస.నరసింహ, జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఉద్యోగాలు భర్తీ నిబంధనలు పారదర్శకంగా, నిజాయతీగా, సమానత్వ హక్కు గురించి వివరించే రాజ్యాంగంలోని 14వ అధికరణానికి అనుగుణంగా ఉండాలని ఏకగ్రీవంగా తెలిపింది. ధర్మాసనం తరపున జస్టిస్ మిశ్ర తీర్పును చదివారు. ఆట మధ్యలో రూల్స్ మార్చకూడదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఉద్యోగాల ప్రకటన జారీ చేసినప్పటి నుంచే నియామక ప్రక్రియ మొదలవుతుందని, పోస్టుల భర్తీతో ముగుస్తుందని తెలిపింది. తగిన అనుమతి ఉంటే తప్ప నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఉద్యోగాల అర్హతలను మార్చకూడదని పేర్కొంది. ఆ నిబంధనలకు చట్టబద్ధత ఉందని, వాటిని పాటించాల్సిన బాధ్యత నియామక సంస్థలపై ఉందని తెలిపింది. అదే సమయంలో సెలక్ట్ లిస్టులో పేరున్నంత మాత్రాన ఉద్యోగం పొం దేందుకు తిరుగులేని హక్కు ఉన్నట్టు కాదని స్పష్టం చేసింది. సహేతుక కారణాలు ఉంటే ఆ పోస్టును భర్తీ చేయకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చని తెలిపింది . ఆ కారణాలను వెల్లడించాల్సి ఉంటుందని పేర్కొంది. ఒకవేళ పోస్టులు ఖాళీగా ఉంటే సెలెక్ట్ లిస్టులో చోటు దక్కించుకున్న అభ్యర్థులకు ఉద్యోగాలను నిరాకరించి, ఏకపక్షంగా వ్యవహరించకూడదని వివరణ ఇచ్చింది. తగిన కారణాలు, అనుమతుల మేరకు మధ్యలో నిబంధనలు మార్చినా అవి పరీక్షలు నిర్వహించేవారికి, పేపర్లు దిద్దేవారికి, ఇంటర్వ్యూలు జరిపే వారికి ఆశ్చర్యం కలిగించేవిగా ఉండకూడదని స్పష్టంచేసింది.

# రేవంత్ రెడ్డి వాస్తు పిచ్చితో సచివాలయంలో మార్పులు చేస్తున్నారు



హైదరాబాద్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తు పిచ్చితో సచివాలయంలో మార్పులు చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు 'సచివాలయంలో వాస్తు మార్పులు' అంటూ వచ్చిన పత్రికా కథనాన్ని ట్వీట్ కు జోడించారు. గ్రీన్ టెక్నాలజీతో, ఫైర్ సేఫ్టీ నిబంధనలతో బీఆర్ఎస్ హయాంలో సచివాలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. దేశానికి తలమానికమైన కొత్త సచివాలయాన్ని తాము నిర్మిస్తే... వాస్తు పిచ్చి అంటూ ఆరోజు రేవంత్ రెడ్డి విమర్శలు చేశారని మండిపడ్డారు. కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఆయన ముఖ్యమంత్రి అయ్యాక సచివాలయానికి పూటకో మార్పు చేస్తున్నాడని విమర్శించారు. వాస్తు దోషం పేరుతో ఒక్క గేటును మార్చడానికి రూ.4 కోట్లు ఖర్చు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఇది కదా అసలు సిసలైన కాంగ్రెస్ మార్క్ 'మార్పు' అని ఎద్దేవా చేశారు.

# కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయి

**- ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపు - కిషన్ రెడ్డి**



హైదరాబాద్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఆర్థికంగా దివాలా తీశాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనపై 11 నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోందన్నారు. సికింద్రాబాద్‌లో జరిగిన సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... బీజేపీకి సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు, యువత, రైతుల సమస్యలపై బీజేపీ పోరాటం చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడినట్లయిందన్నారు. ఏడాది పాలన పూర్తి కావొస్తున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ఓ వైపు సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకుంటూ మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలపై పోరాడాలన్నారు. దేశంలో జమ్ముకశ్మీర్ నుంచి తమిళనాడు వరకు దాదాపు అన్ని పార్టీల్లోనూ కుటుంబ పాలన సాగుతోందన్నారు. కానీ బీజేపీలో మాత్రం కార్యకర్తల నుంచి ఉన్నతస్థాయి వరకు పదవులు దక్కుతాయన్నారు. కేసీఆర్ హయాంలో రూ.7 లక్షల కోట్లు అప్పులు అయితే... కాంగ్రెస్ పాలనలోనూ అదే కొనసాగుతోందని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో తీర్పును ఇచ్చారని వెల్లడించారు.

# డొనాల్డ్ ట్రంప్ నాకు మంచి స్నేహితుడే.. కేఏ పాల్




హైదరాబాద్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : అమెరికా అధ్యక్షుడిగా మరోసారి గెలిచి డొనాల్డ్ ట్రంప్ చరిత్ర లిఖించారు.. రిపబ్లికన్ పార్టీకి చెందిన డొనాల్డ్ ట్రంప్ అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా రెండోసారి అధికారం చేపట్టనున్నారు. హోరాహోరీగా జరిగిన అధ్యక్షుడి ఎన్నికల పోరులో కమలా హారిస్‌పై ట్రంప్ భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ 277 ఎలక్టోరల్ ఓట్లు సాధించగా.. డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కు 226 ఎలక్టోరల్ ఓట్లు సొంతంచేసుకున్నారు. అటు సెనెట్, పాపులర్ ఓట్లలోనూ ట్రంప్‌దే పైచేయి కనిపించింది.. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా.. జేడీ వాన్స్ ఉపాధ్యక్షుడిగా వ్యవహరించనున్నారు. అయితే.. డొనాల్డ్ ట్రంప్ రెండో సారి అధ్యక్షుడిగా గెలిచి రికార్డు సాధించడం పట్ల ప్రపంచవ్యాప్తంగా ఆయనకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మరొకసారి విజయం సాధించిన డోనాల్డ్ ట్రంప్ కు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం మీడియాతో మాట్లాడిన కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎవరు కూడా ట్రంప్ గెలుస్తారని ఊహించలేదని.. పేర్కొన్నారు. 92% మంది కమలహారిస్ ను సపోర్ట్ చేశారని.. కానీ ఓడిపోయారని.. ట్రంప్ మాత్రం రికార్డు స్థాయిలో విజయం సాధించారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా కమల హారీస్ కు సపోర్ట్ చేశారని.. కానీ ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ ట్రంప్ కు సపోర్ట్ చేస్తున్నాని చెప్తున్నారు. అది కరెక్ట్ కాదంటూ పేర్కొన్నారు. 1994 నుంచి తనకు ట్రంప్ మంచి స్నేహితుడని.. కేఏ పాల్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రపంచంలో శాంతి నెలకొల్పేందుకు ట్రంప్ తప్పకుండా కృషి చేయాలంటూ సూచించారు.

# చెస్ లో ప్రపంచ నెంబర్ 2 ర్యాంకును కైవసం చేసుకున్నతెలంగాణ యువతేజం

**-తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు**



చెన్నై,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : చెస్ లో ప్రపంచ నెంబర్ 2 ర్యాంకును కైవసం చేసుకున్నతెలంగాణ యువతేజం, భారత చెస్ గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఎరిగైసి గారు ప్రపంచ నంబర్ 2 ర్యాంకును కైవసం చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. తనకు అతి సమీపంలో ఉన్న మొదటి ర్యాంకును సైతం అర్జున్ సాధించగలరని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. చెన్నై గ్రాండ్ మాస్టర్స్ చెస్ టోర్నీలో 3వ రౌండు విజయంతో లైవ్ చెస్ రేటింగ్ లో 2805.8 పాయింట్లు సాధించిన అర్జున్ ఎరిగైసి వరల్డ్ నంబర్ 2 స్థానానికి ఎగబాకారు. 2831.0 పాయింట్లతో నార్వే దేశస్తుడు మాగ్నస్ కార్ల్‌సన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.

# రవీంద్ర భారతిలో కళా ప్రదర్శన నిర్వహించిన కళాకారుడికి ఘనంగా సన్మానం




హత్నూర,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని సిరిపుర గ్రామానికి చెందిన ఆగం యాదగిరి (రాజు) రవీంద్ర భారతిలో కళా ప్రదర్శన నిర్వహించినందున అతనిని డాన్స్ మాస్టర్ గణేష్ అభినందించడం చాలా సంతోషకరమని గ్రామ మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ అన్నారు. మారుమూల ప్రాంతాల్లో భజనలు చేస్తూ భక్తిపార్వశం అలవర్చినటువంటి యాదగిరి రవీంద్ర భారతిలో కళా ప్రదర్శించడం చాలా గర్వంగా ఉందని అందుకు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా శాలువా పూల మాలలతో సన్మానించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

---

# హమాలి కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకురావాలి ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి



నారాయణఖేడ్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : హమాలి కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకురావాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమాలి కార్మికుల సమావేశం నారాయణఖేడ్ పట్టణంలోని బైపాస్ రోడ్ లో నిర్వహించడం జరిగింది. సంక్షేమ చట్టం కార్మికులకు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం అమాలి కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించడం తగ్గదు అన్నారు. సంక్షేమ చట్టంతో పాటు వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. వారి వయసు రిత్యా వారికి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. హమాలి కార్మికులు పనిచేస్తున్న క్రమంలో ప్రమాదాలు జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించి వారికి ప్రత్యేక నిధిని కేటాయించాలన్నారు. బజార్ అమాలి గాని సిమెంట్ షాపుల్లో పనిచేస్తున్న పనిచేస్తున్న అమాలీలకు ప్రభుత్వం రోజువారిగా పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, వెంకట్, సాయిలు, లక్ష్మయ్య, పోచయ్య, ఎం. సంగమేశ్ తదితరులు పాల్గొన్నారు.

---

# వెంకటేశ్వర కాటన్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





సదాశివపేట,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండల పరిధిలో గల వెంకటేశ్వర కాటన్ మిల్ లో సీసీఐ పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, రైతులతో సమస్యల గురించి ప్రత్యక్షంగా తెలుసుకొని సంబంధిత అధికారులకు సూచనలను చేసారు, అలాగే మిల్లు యాజమాన్యం కూడా సరైన ధర చెల్లించాలని, లేని పక్షంలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సరస్వతి, మార్కెట్ కమిటీ సెక్రెటరీ, సిడిసి ఛైర్మెన్ జి. రాంరెడ్డి వివిధ గ్రామాల పత్తి రైతులు పాల్గొన్నారు.

---

# సీఎం సహాయ నిధి పేదల ఆరోగ్యానికి ఎంతో భరోసా



శివంపేట,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : శివంపేట మండలం గంగాయి పల్లి గ్రామానికి చెందిన పీ. మల్లమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురికావడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముఖ్య మంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన రూ. 55,500/- యాభైఐదువేల ఐదు వందల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బారాసా సీనియర్ నాయకులు చంద్రా గౌడ్, మన్సూర్, గూడూరు యాథా గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ లు ఏనుగు అశోక్ రెడ్డి, చంద్రకలశ్రీశైలం యాదవ్, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లాయాక్ షేక్, సిలివేరు వీరేశం, అంజిరెడ్డి, రాకేష్ రెడ్డి, సాత్విక్ గౌడ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

---

# 108 సంస్థ నందు ఉద్యోగ నియామకాలు



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : ఈ యం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ 108 సంస్థ నందు తేది: 09-11-2024న ఉద్యోగాల కొరకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగునుందని మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతలు: బి యస్ స్సి (బి జడ్ సి), బి యస్ స్సి నర్సింగ్, జియన్ యం, బి పార్మా , డి ఫార్మా, డియం యల్ టి, యం యల్ టి, ఉండాలి. వయస్సు: 30 సంవత్సరాల లోపు కలిగి ఉండాలి. పనిచేయు ప్రదేశం: తెలంగాణా మాత్రమే . కావున ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను మరియు ఒక జిరాక్స్ సెట్ ను వెంట తీసుకొని ఇంటర్వ్యూకి హాజరు కాగలరు.

# రైతులు ఆరబెట్టుకున్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**- తహసిల్దార్ గంగభవాని**



గుమ్మడిదల,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండల పరిధిలో ఏర్పాటు అయిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబెట్టుకున్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తహసిల్దార్ గంగాభవాని మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు ను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాటైన ఆరు కొనుగోలు కేంద్రాలలో ఇప్పుడిప్పుడే రైతులు ధాన్యం తరలించి ఆరబెట్టుకుంటున్నారని గురువారం నాటికి సుమారు అన్ని ధాన్యం కేంద్రాలలో మూడు నాలుగు కుప్పలు మాత్రమే తూకం వేసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులంతా వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని తాలు లేకుండా జల్లించుకొని కొనుగోలు కేంద్రాలకు తరలించి వెంటనే తూకం వేయించుకోవాలన్నారు. ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, మండల పరపతి సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సీఈఓ లక్ష్మణ్ నాయక్, ఏఈఓ, రైతులు తదితరులున్నారు.

---

# కులగణన పేరుతో సామాన్యులను మభ్యపెడుతున్న కాంగ్రెస్

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : కులగణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజలను మభ్యపెడుతున్నరాని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. గురువారం గుమ్మడిదల మండల కేంద్రంలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలను కులగనణ పేరుతో సామాన్యలను ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదని అగ్ర వ్యక్తం చేశారు.సామాన్య ప్రజలకు ప్రభుత్వాలు బ్యాంక్ ఖాతాలను తీసుకోవాలని వాటి ద్వారా సంబంధిత ప్రభుత్వ లావాదేవీలను చేసుకోవచ్చని సూచించారు. అయినప్పటికీ బ్యాంకు వివరాలను కూడా బీసీ ఘనలో పొందుపరచడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి నాయకులు దేవేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, మొగులయ్య, ఆకుల సత్యనారాయణ, భాస్కర్, సంజీవరెడ్డి, వెంకట్రామిరెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, అంబర్పేట మహిపాల్ రెడ్డి, సూర్యనారాయణ, సుధాకర్ రెడ్డి , అయూబ్, ఎండి గౌస్, మేకల రవి, బీరప్ప, రాజు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

---

# కానిస్టేబుల్ పై కేసు నమోదు



నర్సాపూర్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ పై వేధింపులు గురి చేస్తూ సిసిఎస్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాములపై కేసు నమోదు అయింది. నర్సాపూర్ కు చెందిన మహిళ ఉద్యోగిపై కానిస్టేబుల్ రాము వేధింపులకు గురి చేస్తున్నాడని, తమ ఇంటికి వెళ్లి ఇంటి తలుపు కొట్టాడు అంటూ బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.

---

# సదాశివపేటలో సమగ్ర సర్వే పరిశీలించిన జిల్లా కలెక్టర్



సదాశివపేట,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలు తమ వివరాలు అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కోరారు. గురువారం సదాశివపేట పట్టణంలోని 25 వార్డు హాట్కార్ పేటలో చేపట్టిన ఇంటింటి సర్వే ను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఈనెల 8వ తేదీ వరకు హౌస్ లిస్టింగ్ సర్వే చేయాలని తెలిపారు. ఈ సర్వే ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాల అమలు మరియు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసమే చేపడుతున్నామని ప్రజలు ఎటువంటి అనుమానం లేకుండా వివరాలు చెప్పటానికి సహచరించాలని తెలుపడం జరిగింది. సర్వే కు సంబందించిన మునిసిపాలిటీలో మొత్తం 94 బ్లాక్ లలో ఏర్పాటు చేసి రెండు మూడు రోజుల వరకు ప్రతి ఇంటింటికి తిరిగి పట్టణంలో ఎన్ని ఇండ్లు ఉన్నాయో తెలుసుకొని ఇంటింటిస్టిక్కర్ అతికించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలార్లు, మిన్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్కాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



కొండాపూర్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : కొండాపూర్ మండలం మల్కాపూర్‌లో పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం పరిశీలించారు. ఈ సందర్బంగా రైతుల నుండి ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించి, సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు. కేంద్రంలో ఉన్న వ్యవస్థలను, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిక్షించి, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్ర స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ పంటను రాసులుగా పోసి ఉంచిన తీరును పరిక్షించి, ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. తేమ శాతం అనేది పంట నాణ్యతను నిర్ధారించడంలో కీలకంగా ఉంటుంది, కాబట్టి అది అనుకూలంగా ఉందా లేదా అన్న అంశంపై తనిఖీ చేయాలని తెలిపారు. ఈ సారి సన్నరకం, దొడ్డురకం వేర్వేరు గా కేంద్రాలను అందుబాటులో ఉంచామని వివరించారు. ఈ సందర్భంగా రైతుల భద్రత కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించిన కలెక్టర్, ధాన్యాన్ని పరిగణలోకి తీసుకోవడానికి అవసరమైన ట్రక్ షీట్స్ వచ్చాయా లేదా అని, ప్రతి బిల్లు సక్రమంగా ట్యాగ్ అయ్యిందా అనే అంశాలు పరిశీలించారు. రాబోయే ధాన్యాన్ని నిల్వ చేయడానికి కొత్త గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయా అని అరా తీశారు. ధాన్యం సేకరణ, కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ (ఆన్‌లైన్ పర్చేస్ మానిటరింగ్ సిస్టమ్) మరియు లోకల్ యాప్‌లో నమోదు చేయడం వల్ల డిజిటల్ ట్రాకింగ్ సులభమవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సారి, సన్నరకం, దొడ్డు రకం ధాన్యం సేకరణకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రాసెస్ మరింత సులభంగా జరుగుతుందని వివరించారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే, సేకరించిన ధాన్యాన్ని నిర్దేశిత రైస్ మిల్లులకు వెంటనే తరలించే విదంగా క్రియాశీల ప్రణాళికను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ధాన్యం సేకరణ కేంద్రాలలో రైతులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచామని కలెక్టర్ తెలియ జేశారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ దిశగా వేగంగా సాగుతోందని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖ ల అధికారులు వున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు జహీరాబాద్





జహీరాబాద్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పిఎసిఎస్ చైర్మన్ మచెందర్ హగ్గెల్లి గ్రామానికి చెందిన సతీశ్ కుమార్ కి రూ.36,000/- మిర్జపుర్ గ్రామానికి చెందిన ముకీం అహ్మద్ గారికి రూ.12,000/- లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీ రాములు, నాయకులు దత్త రెడ్డి, ఇమ్రాన్, చిన్న రెడ్డి, విజయ్ రాథోడ్, మోహన్ రాథోడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దచెల్మడ లో ట్రాక్టర్ బ్రాండ్ రైతూ అవగాహన సదస్సు





మునిపల్లి,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా మునిపల్లిలోని పెద్దచెల్మడ గ్రామంలో ఇంద్రస్టీయల్ ఇండియా లిమిటెడ్ ట్రాక్టర్ బ్రాండ్ కంపెనీ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు వచ్చినటువంటి రైతులకు మిరప పంటలో వచ్చే చీడపీడల నివారణ మరియు సస్యరక్షణ చర్యల అవగాహన కోసం జోనల్ మేనేజర్ (జియం ) శేఖర్ రెడ్డి రైతులకు తెల్పడం జరిగింది. మిరపలో వచ్చే పై ముడత కి షిన్వా, హర్కలాస్ మందును, కింది ముడతకి కునోచి మందును, మరియు కొమ్మకుల్లాడు, బుదిదతెగుళ్ళ కి ప్రిజం మందును, కాయకుల్లుడు కి ఇజుకి, పూతకోసం చపెరాన్ మరియు గోల్డ్ స్టీమ్ మందును పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మార్కెట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ దీలిప్ కుమార్, గోపాల్ సేల్స్ రిప్రెజెంట్ జహీరాబాద్, గణేష్ సేల్స్ రిప్రెజెంట్ సంగారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు పర్టీలెజర్ డీలర్లు రాజారాం, చంద్రయ్య, దత్తు మరియు రైతులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ మందిర్ భూమి పూజ కార్యక్రమం

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ మండలం గుండు తండ గ్రామపంచాయతీ పరిధిలోని నాణ్య నాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ భవాని మాతల మందిర్ భూమి పూజ కార్యక్రమానికి హాజరై కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచులు నార్య నాయక్, సంతోష్, వార్డు మెంబర్ బాబు సింగ్ నాయకులు భీమ్లా నాయక్, తారా సింగ్, మోహన్, బిమ్లా నాయక్, రాములు నాయక్, దేవులా నాయక్ తదితరులు ఉన్నారు.

## కుల గణన సర్వే లో పాల్గొన్న ఎంఎల్ఎ డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : నాగల్ గిద్ద మండల పరిధిలోని ఔదత్ పూర్ గ్రామం లో నేడు కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల గణన సర్వే లో అధికారులు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించి పూర్తిస్థాయిలో కుటుంబ వివరాలను నమోదు చేయించాలని ఎమ్మెల్యే గ్రామస్తులను కోరారు. వలసలు వెళ్లిన వారి కుటుంబ వివరాలను డోర్ లాక్ చేయబడి ఉన్న కుటుంబ వివరాలను సైతం గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని వారి కుటుంబ వివరాలను నమోదు చేయించాలన్నారు యుద్ద ప్రాతిపదికన జరిగే ఈ సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా పాల్గొని తెలంగాణ రాష్ట్రంలోనే నారాయణఖేడ్ నియోజకవర్గన్ని రోల్ మోడల్ అయ్యేవిధంగా ప్రతి ఒక్కరు చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గతో పాటు నర్సింగ్ రావు పాటిల్, గుండేరావు పాటిల్, అనిల్ పాటిల్, పాల్గొన్నరు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ







కొండాపూర్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : కొండాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొండాపూర్ మండలకాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ విద్యార్థులకు అన్ని వసతులను కల్పించి మెరుగైన విద్యను అందించాలన్నారు. ఈ విధంగా వారికి మెరుగైన విద్యను అందిస్తే వారి భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని కాబట్టి ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారికి అర్థం కాకపోతే మరోసారి అర్థమయ్యేలా ఓపికతో చెప్పి వారిలో కృషి పట్టుదలను చైతన్యాన్ని నింపితే భవిష్యత్తులో ప్రయోజకులవుతారని కొండాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కోరారు. అనంతరం మండల విద్యాధికారి ఎంఈఓ సి. దశరథ్ మానవత్వం సేవా దృక్పథం కనుమరుగవుతున్న ఇలాంటి సమయంలో మేమున్నామంటూ ముందుకు వచ్చి విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేసిన కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గారికి మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్ గారికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఆయన అన్నారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా ముందుండాలని ఆయన సూచించారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల పట్ల కబడ్డీ వాలీబాల్ కోకో వంటి వివిధ క్రీడల్లో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో మన దేశానికి రాష్ట్రానికి జిల్లాకు మండలానికి ఈ తమ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలను సంరక్షించుకోవాలనే ఆలోచనతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ అసోసియేషన్ యూనియన్ సహకారంతో 165 మంది విద్యార్థులకు తమిళనాడు రాష్ట్రంలో ప్రత్యేకంగా తయారు చేయించి ఈ స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామం మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, పిఎసిఎస్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ ,వెంకన్న, సంతోష్ రెడ్డి,సాంబశివరావు, మోహన్ , నారాయణరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించిన వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనరసింహ



ఆందోల్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : అందోల్ నియోజకవర్గ కేంద్రం అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ప్రారంభమయ్యే నర్సింగ్ కళాశాల పనులను మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనరసింహ అధికారులు మరియు కళాశాల సిబ్బంది తో కలిసి పర్యవేక్షించారు. ఆందోల్ లోని గురుకుల పాఠశాలలో ఈనెల తేదీ 11 నుండి 14 వరకు జరిగే జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్ కి సంబంధించి ఏర్పాటుచేస్తున్న మైదానం పనులను మరియు ఇతర అభివృద్ధి పనులను పర్యవేక్షించి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

## ఉపాధ్యాయుల గొంతుకనవుతా

**- పిఆర్టియు టిఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగా మహేందర్ రెడ్డి**



మెదక్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఉపాధ్యాయుల గొంతుకనవుతానని పిఆర్టియు టిఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగా మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. పిఆర్టియు టిఎస్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి సౌజన్యంతో గురువారం రోజు మెదక్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలపై శాసనమండలిలో తన గళం వినిపించి ఉపాధ్యాయుల కు సేవ చేస్తానని తెలిపారు. విద్యార్థి దశ నుండి నాకు మెదక్ జిల్లాతో అనుబంధం ఉందని అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొని పేద విద్యార్థులకు విఎంఆర్ ఫౌండేషన్ తో సేవా కార్యక్రమాలు నిర్వహించానన్నారు. ఈరోజు నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్ లను అందించే అవకాశం నాకు లభించిందని తెలిపారు. మీ వృత్తి నైపుణ్యంతో విద్యార్థులకు చక్కటి భోధన చేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని కోరారు. పిఆర్టియు జిల్లా శాఖ అధ్యక్షులు సుంకరి కృష్ణ మాట్లాడుతూ 2024 డిఎస్సి ఉపాధ్యాయులకు వంగ మహేందర్ రెడ్డి చేతుల మీదుగా 270 మంది ఇటీవలే ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన నూతన ఉపాధ్యాయులకు వాళ్ల సర్వీస్ కాలం అంతా ఉపయోగపడే సర్వీస్ రిజిస్టర్ లను అందించడం జరిగిందన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గురించి నూతన ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు ఉండే సెలవులు, సౌకర్యాలు, విధులు,బాధ్యతలు మొదలైన సర్వీస్ విషయాలను తెలియజేయడం జరిగిందన్నారు. పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులు ఎదుర్కొన్న సమస్యలను మొదలుకొని నేడు పొందుతున్న సౌకర్యాల గురించి అందుకు పిఆర్టియు చేసిన కృషి వివరించడం జరిగిందన్నారు. ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని దాని విలువను కాపాడే విధంగా . ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న, పేద విద్యార్థులకు ఉత్తమ బోధన చేసి భావితరాలను తయారు చేయాలని నూతన ఉపాధ్యాయుల ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పిఆర్టియూ మాజీ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి,. పత్రిక సంపాదకవర్గ సభ్యులు వెంకట్రామిరెడ్డి , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్.మల్లారెడ్డి, ఉపేందర్ రెడ్డి, మహేష్ కుమార్, దుర్గయ్య, రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు 22 మండలల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు నూతన ఉపాధ్యాయులు మరియు 22 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగరాజు తిరుపతిరెడ్డి, శిరిగే శేఖర్. ఇమ్మడి సంతోష్ కుమార్, అమీరుద్దీన్ సహదేవ్, రాఘవేందర్ అనిల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి నాగరాజు పంతులు రాజు నరేందర్ రెడ్డి సురేష్, రమేష్, సునీల్ సత్యనారాయణ, సుభాష్ రెడ్డి, శశాంక్, రాజు మ్యాడం వీరేందర్ పట్టణ అధ్యక్షులు వీరేశం ప్రధాన కార్యదర్శి ఎగొండ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకే సర్వే



మెదక్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సమగ్ర ఇంటింటి సర్వే ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన సూచించారు. సొంత నిర్ణయాలు తీసుకోకుండా, ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం సర్వే నిర్వహించాలని, ఎక్కడైనా పొరపాట్లు జరిగితే మళ్లీ (రీ స్టిక్కర్స్, రీ సర్వే ) మొదటి నుండి సర్వే నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లో ని ప్రజలు పొలాలకు ఉదయం వెళతారు గనుక ఇంట్లో ఉన్న సమయం లో తొందరగా వెళ్ళి సర్వే నిర్వహించాలని, సెల్ఫ్, డిక్లరేషన్ భాష, కోడ్ లను జాగ్రత్తగా నమోదు చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తూప్రాన్ తాసిల్దార్ విజయలక్ష్మి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు**



మెదక్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం రాయిన్ పల్లి ప్రాజెక్ట్ రాయిన్ పల్లి గ్రామములో 100% రాయితీ పై చెప పిల్లల విడుదల కార్యక్రమం మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మత్స్యశాఖ ఆధ్వర్యంలోఒక లక్ష 13 వేల 672 చేప పిల్లలను 1 లక్ష 80 వేల ఖర్చుతో చేప పిల్లలను విడుదల చేసినట్లు చెప్పారు.మెదక్ జిల్లాలో ఉచిత చేప పిల్లల పంపిణీ 100శాతం రాయితీతో అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు జీవనోపాధి కల్పించి, వారి జీవితాలలో వెలుగులు నింపాలనేదే ఆశయంగా పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని, మత్స్యకారులకు 5 లక్షల ప్రమాద బీమా చేశామని మత్స్యకారులకు చేపలను అమ్మేందుకు 10 లక్షల విలువ చేసే వాహనాలను 40% సబ్సిడీ తో అందిస్తున్నట్లుతెలిపారు. అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 66 లక్షల చేప పిల్లలను దాదాపు 82 చెరువులల్లో ఉచితంగా విడుదల చేయడం జరిగిందన్నారు. మత్స్యకారులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు.చేప పిల్లలను పెంచి, వాటి ఉపాధిని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మానేగాళ్ళ రాంకిష్టయ్య,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీష్ హనుమంతరావు జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం,ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, అరి లక్ష్మణ్, మత్స్యశాఖ సిబ్బంది సంతోష్, భరత్, డేవిడ్ మల్లేష్ జయరాం,యాదగిరి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే భూ సర్వే పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులలో భూ సర్వే వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ చాంబర్లో నేషనల్ హైవే అథారిటీస్ అధికారులతో నేషనల్ హైవే 765-డిజి మెదక్ - సిద్దిపేట్, మెదక్ టు ఎల్లారెడ్డి ఎన్ హెచ్ -765డి రోడ్డు నిర్మాణ పనుల భూ సర్వే పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ - సిద్దిపేట్ 69.97 కిలోమీటర్లు 500 కోట్ల రూపాయలు వ్యయం, మెదక్ - ఎల్లారెడ్డి 43 కిలోమీటర్లు 200 కోట్ల రూపాయల వ్యయం నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి భూ సర్వే వేగవంతం చేయాలని రోడ్డు విస్తీర్ణంలో ఎదురవుతున్న సమస్యల గురించి, రోడ్డు విస్తీర్ణం పనులలో ఎదురయ్య సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సహకరించి, నిర్మాణ పనులు పూర్తయేల చూడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి, నేషనల్ హైవే ఈ.ఈ బలరాం కృష్ణ, డి ఈ ప్రవీణ్ రెడ్డి, వినోద్, మురళి, సంబంధిత రోడ్ కాంట్రాక్టర్స్, కన్సల్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ పక్కాగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్,నవంబర్ 08 ( మెతుకు సీమ న్యూస్) : కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. తూప్రాన్ మండలం రావెల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. సన్న రకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా, సక్రమంగా చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. సమగ్ర కార్యాచరణ తో ముందుకు పోవాలన్నారు ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకు వినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పాడిచన్ పల్లి విద్యార్థులు



మెదక్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా లో జరిగినటువంటి ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 17 బాలికల విభాగంలో మెదక్ తరపున పాల్గొని నవ్య శ్రీ ఖమ్మం లో జరగబోయే రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికయ్యింది . సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మినీ స్టేడియంలో జరిగినటువంటి మెదక్ ఉమ్మడి జిల్లా స్థాయి సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిద్దిపేట జిల్లాలో జరుగబోయే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు జీ. వంశీ మరియు ఎం అక్షయ లు ఎంపికయ్యారని పాడిచన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి తెలియజేశారు . పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎన్నికైనందుకు విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు మహిపాల్ ను ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అభినందించారు.

# కుల గణన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అధికారులు



రాయికోడ్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని సింగితం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న, సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాది,రాజకీయ, కుల గణన కార్యక్రమాన్ని గురువారం నాడు గ్రామంలోనీ 1 వార్డు లో ప్రారంభించారు, కుల గణనకు సంబంధించిన స్టిక్కర్లను అతికించిన రాయికోడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి సారిక, రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్,పంచాయతీ కార్యదర్శి అనిల్, ఈ కార్యక్రమంలో నాయకులు వీరేశం,రఫిక్,మొగులయ్య,పెంటయ్య,శ్రీనివాస్,మోహన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



కల్హేర్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన దాడే జైపాల్ కుమారుడు, కుమార్తెల పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి హాజరై చిన్నారులని ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, మాజీ సర్పంచ్ లచ్చవ్వ బాలయ్య, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు పిఎసిఎస్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, సాయి గొండ,తదితరులు ఉన్నారు.






# కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటా

- ప్రజల కు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మన అభ్యర్థులు అన్ని స్థానాల్లో గెలవాలి.
- వట్పల్లి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ.
- వట్పల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



జోగిపేట,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : నా ప్రజల కు ఏ ఆపద వచ్చిన నేను ముందుంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం వట్పల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం అభినందన సభకు జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు, ప్రజల కు తాను అండగా ఉండాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి గెలుపు కోసం సాయి శక్తుల కృషి చేయునట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. కార్యకర్తలను ప్రజల ను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రజా కుటుంబాలకు లో ఏవైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడితే తనకు కానీ, సంగారెడ్డి లోని తన కార్యాలయంలో కానీ సంప్రదిస్తే మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయనున్నట్లు తెలిపారు.వట్పల్లి అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్ తో ముందుకెళ్తున్నట్లు మంత్రి తెలిపారు. తాను మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అదునాతన వసతులతో వట్పల్లి మార్కెట్ యార్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వట్పల్లి మార్కెట్ యార్డ్ ఏర్పాటుతో ఈ ప్రాంతం ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రముఖ వాణిజ్య కేంద్రంగా మారిందన్నారు. తాను మొదటిసారి ఎమ్మెల్యే గెలిచిన సమయంలో ఈ ప్రాంతంలో రాత్రి సమయంలో వెళ్లడానికి ప్రజలు భయపడేవారని అలాంటిది ప్రస్తుతం మట్పల్లి ఒక పెద్ద పట్టణంగా మారింది అన్నారు. అల్లాదుర్గం మెటల్ కుంట, జోగిపేట – వట్పల్లి , సంగుపేట– పుల్కల్ , అందోల్ నియోజకవర్గంలోని,రోడ్ల మరమత్తు పనులు రూ. 152 కోట్లతో త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. వట్పల్లిలో నూతన పోలీస్ స్టేషన్ భవనం, మండల కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ఏర్పాటుకు త్వరలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. వట్పల్లి ప్రాంతం విద్యాపరంగా అభివృద్ధి చెందడం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నట్లు తెలిపారు. ఒక పద్ధతి ప్రకారం ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. తన తండ్రి ఈ ప్రాంతంలో 30 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారని , తాను ఇక్కడ 33 సంవత్సరాలు రాజకీయాల్లో ఉన్నారని, తనను తన తండ్రిని ఆదరించిన ఈ ప్రాంత అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ స్థాయి నుండి సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, జిల్లా పరిషత్ చైర్మన్ అందరూ పార్టీ బలపరిచిన అభ్యర్థులే గెలుపొందేలా కార్యకర్తలు విభేదాలు మర్చి ఏకతాటిపై ఉండి పార్టీ కార్యకర్తలు గెలిపించాలని తద్వారా ఈ ప్రాంతం మరింత వేగంగా అభివృద్ధి చెందేలా చూడనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 2004 సంవత్సరంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో జహీరాబాద్ ఎంపీగా సురేష్ షట్కర్ ఉన్న సమయంలో రోడ్డు వెడల్పు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు 32 కోట్లతో సుమారు 41 కిలోమీటర్లు రోడ్డు వెడల్పు పనులు చేపట్టినట్లు తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు గత ప్రభుత్వాలు కనీసం రోడ్డు మరమ్మతులు చేసిన పాపాన పోలేదన్నారు. ప్రాంత అభివృద్ధిపై ప్రతిపక్ష పార్టీకి ఉన్న శ్రద్ధ అల్లాదుర్గం మెటల్ కుంట రోడ్డున చూస్తే అర్థమవుతుంది అన్నారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని రోడ్ల మరమ్మత్తు పనులు రూ.152 కోట్లతో చేపట్టనున్నట్లు తెలిపారు. అందోల్ నియోజకవర్గం విద్య వైద్య ఉపాధి రంగాలలో అగ్రగామిగా నిలపడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఒక పద్ధతి ప్రకారం ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు . వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ శేష రెడ్డి, వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఈశ్వర్ ను పాలకవర్గ సభ్యులకు ఈ సందర్భంగా మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య, జూపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, ఆర్ డి ఓ పాండు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లికార్జున పాటిల్, సీనియర్ నాయకులు మరెల్లి సంగమేశ్వర్, మార్కెటింగ్ శాఖ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి కోసం దాతల నిరంతర సహకారం ప్రశంసనీయం



నారాయణఖేడ్,నవంబర్ 05 ( మెతుకు సీమ న్యూస్) : పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఉంటారని వారి విద్యా అభివృద్ధి కోసం దాతలు నిరంతరం సహకారం అందించడం గొప్ప పుణ్య కార్యమని జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్ అన్నారు.గురువారం నాడు జడ్.పి.హెచ్.ఎస్ నారాయణఖేడ్ పాఠశాల విద్యార్థుల కోసం బసవ చైతన్య సహకారంతో 30వేల విలువగల ఎన్ సి సి యూనిఫామ్ ను అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఈ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 800 మంది విద్యార్థులకు నాలుగు లక్షల విలువల బ్యాగులను సెవోదగం ఫౌండేషన్ సభ్యులు చంద్ర శేఖర్ ఆచార్య అందించడం తోపాటు దాతల సహకారంతో క్రీడా సామాగ్రిని అదేవిదంగా ఎన్నారై సహకారంతో ?30 వేల సౌండ్ సిస్టంను. క్రీడా సామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు.ఈ పాఠశాల అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులతో పాటు దాతలు కృషి చేస్తున్నారని దీనికి తోడు స్వచ్ఛంద సంస్థలు మరింత సహకారాన్ని అందించాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వచ్చినప్పుడే గురువులకు గౌరవం దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి దుస్తుల దాత బసవచైతన్య లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రావు సభ్యులు చంద్రశేఖర్ ఆచార్య, రాజ్ కుమార్, జైపాల్ రెడ్డి, మల్లేశం , హమీద్,రాజయ్య,రాజశేఖర్, సంగ్రామ్ తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com